## 7వ రోజు

## గృహంలా అనిపించే సంఘం

**లేఖనం:  అపొస్తలుల కార్యములు 2:42-47**

**కంఠస్థ వాక్యం: అపొస్తలుల కార్యములు 2:42**

**వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును,**

**రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి.**

దేవుడు మనల్ని కేవలం సంఘానికి హాజరు కావడానికే పిలవలేదు. ఆయన మనల్ని ఒక కుటుంబంగా కలిసి ఉండటానికి, ఒకరిపట్ల ఒకరు శ్రద్ధ చూపుతూ, కలిసి ఎదిగే ఆయన యొక్క కుటుంబముగా ఉండడానికి పిలుచారు.

### 1. వాక్యాన్ని వినండి

అపొస్తలుల కార్యములు 2:42–47 ను నెమ్మదిగా చదవండి.

⇒ ఆది సంఘము యొక్క విశ్వాసులు దేనియందు నిలిచియున్నారు (దేనిపట్ల అంకితభావం కలిగి ఉన్నారు)?

⇒ వారు ఒకరినొకరు ఏ విధముగా పట్టించుకున్నారో ఈ వాక్యభాగం మనకు ఏమి తెలియజేస్తుంది?

### 2. నేను కేవలం సంఘానికి వస్తున్నానా? లేక నిజంగా సంఘ కుటుంబంలో భాగమై ఉన్నానా?

మీ సంఘ జీవితం గురించి నిజాయితీగా ఆలోచించండి.

⇒ నేను సంఘంలోని వారితో నిజంగా సహవాసం కలిగి ఉన్నానా? లేక వచ్చి, హాజరై, వెళ్లిపోతున్నానా?

⇒ సంఘము అనే కుటుంబంతో మరింతగా కలిసిపోవడానికి నాకు ఏమి సహాయపడుతుంది?

### 3. ఎవరి అవసరాలను నేను గమనించాలి?

ఆరంభ సంఘం అవసరాలను గమనించి, శ్రద్ధతో స్పందించేది.

⇒ నా చుట్టూ ఉన్నవారిలో ఒంటరిగా ఉన్నవారు, నిరుత్సాహపడినవారు, సంఘానికి రానివారు, కష్టాల్లో ఉన్నవారు, ప్రోత్సాహం అవసరమైన వారు ఎవరైనా ఉన్నారా?

⇒ ఈ వారంలో ఆ వ్యక్తి కోసం నేను చేయగల ఒక చిన్న పని ఏమిటి?

**4. నేను పునరుద్ధరించుకోవాల్సిన సంబంధం ఏదైనా ఉందా?**

సంఘ కుటుంబం పరిపూర్ణమైనది కాదు. కొన్నిసార్లు బాధ, అపార్థం లేదా దూరం ఏర్పడవచ్చు.

⇒ నేను క్షమించాల్సిన, మాట్లాడాల్సిన, ప్రోత్సహించాల్సిన లేదా సమాధానపడాల్సిన వ్యక్తి ఎవరైనా ఉన్నారా?

⇒ నేను తీసుకోగల ఒక వినయపూర్వకమైన అడుగు ఏమిటి?

**6. మీ ఇంట్లో వీటి గురించి మాట్లాడండి**

మీ కుటుంబంతో కొన్ని నిమిషాలు సమయం తీసుకుని చర్చించండి:

⇒ ఇతరులకు మన చర్చి ఒక ఇంటిలా అనిపించేలా చేయడానికి కుటుంబంగా మనం ఏమి చేయగలం?

⇒ ఈ వారం మనం కలిసి ప్రోత్సహించగల, సందర్శించగల, ఆహ్వానించగల లేదా ప్రార్థించగల ఒక వ్యక్తి లేదా కుటుంబం ఎవరు?

**గుర్తుంచుకోవలసిన మూడు పదాలు:**

**ఆసక్తి** – వాక్యములో, ప్రార్థనలో, మరియు సహవాసములో వృద్ధి చెందండి.

**ఐక్యత** – జీవితమును మీరు ఒంటరిగా మోయవద్దు, మరియు ఇతరులను కూడా ఒంటరిగా మోయనివ్వవద్దు.

**లోకానికి కనుపరచుట** – మన ప్రేమ ద్వారా యేసు ఎలాంటివారో ప్రజలు చూడగలిగేలా జీవించండి.